కరీంనగర్, ఆదివారం 26 నవంబర్ 2023
నమస్తే తెలంగాణ
www.ntnews.com




**మురిసిన మూసారాంబాగ్..**

హైదరాబాద్ పరిధిలో మలక్‌పేట నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డికి మద్దతుగా మూసారాంబాగ్ డివిజన్‌లో శనివారం రాత్రి నిర్వహించిన రోడ్ షోకు పెద్దసంఖ్యలో హాజరైన ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే తారక రామారావు

# గులాబీ ప్రభం‘జనం’

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తుండటంతో బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో మరింత దూకుడు పెంచింది. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ఒకవైపు, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత మరోవైపు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలు నిర్వహిస్తుండగా, అభ్యర్థులకు మద్దతుగా మంత్రులు రోడ్ షోలు, కార్నర్ మీటింగులు చేపడుతున్నారు. బీఆర్ఎస్ బహిరంగ సభలకు, రోడ్ షోలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నది. చౌరస్తాలో పట్టలేనంత ప్రజలు తరలివస్తుండటంతో సమీప భవనాలు సైతం నిండిపోతున్నాయి. తెలంగాణ అంతటా శనివారం మంత్రులు నిర్వహించిన రోడ్ షోలు, ప్రచార సభలకు ప్రజలు పోటెత్తారు. తమ మద్దతు అభివృద్ధి ప్రదాత కేసీఆర్‌కేనని, కారు గుర్తుకే ఓటేస్తామని ముక్తకంఠంతో నినదిస్తున్నారు.



కామారెడ్డి జిల్లా భిక్కనూర్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన రోడ్‌షోలో భవనం పైనుంచి మంత్రి కేటీఆర్‌ను చూసేందుకు, ఫొటోలు తీసుకొనేందుకు ఎగబడుతున్న ప్రజలు

## పాలకుర్తి.. బిల్డింగులపైకెక్కి..



జనగామ జిల్లా పాలకుర్తిలో నిర్వహించిన రోడ్‌షోలో మంత్రి హరీశ్‌రావు ప్రసంగాన్ని బంగ్లాలపైనుంచి ఆసక్తిగా వింటున్న ప్రజలు

## బావుపేట.. కారు బాట



కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం బావుపేటలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ ప్రచారానికి భారీగా తరలివచ్చి నినాదాలిస్తున్న ప్రజలు

## ఇందూరు.. కారు జోరు



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన రోడ్‌షోకు పెద్దసంఖ్యలో హాజరైన ప్రజలను ఉద్దేశించిన మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తా, ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి

## చీకటిమామిడిలో గులాబీ వెలుగులు



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం చీకటిమామిడిలో హరీశ్‌రావు రోడ్ షోకు హాజరైన అశేష జనవాహిని

## మానుకోట.. గులాబీ కోట



మహబూబాబాద్‌లో శనివారం మంత్రి హరీశ్‌రావు పాల్గొన్న రోడ్‌షోకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు

## నెక్కొండ.. బీఆర్ఎస్‌కు జై కొట్టంగ



బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డికి మద్దతుగా మంత్రి హరీశ్‌రావు పాల్గొన్న వరంగల్ జిల్లా నెక్కొండ రోడ్‌షోకు తండోపతండాలుగా తరలివచ్చిన ప్రజలు

## గంగమ్మా... నిండు మనసుతో దీవించమ్మా



నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం మమ్మాయిపల్లి గ్రామ శివారులోని మార్కండేయ చెరువులో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

## రైతు ప్రభుత్వానికే మద్దతు



వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మద్దిగట్ల శివారులోని ఓ పత్తి చేనులో పనిచేస్తున్న రైతు, కూలీలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి నిరంజన్‌రెడ్డి